2024 (1) THCR

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్.**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్**

క్రిమినల్ రివిజన్ కేసు నెం. 1521 మరియు 1530/2006

**తీర్పు తేది :28-02-2024**

**Crl.R.C.No.1521 of 2006:**

Md. తహ్సీన్

**వర్సెస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా ప్రాతినిధ్యం,
హైకోర్టు, హైదరాబాద్.

**Crl.R.C.No.1530 of 2006:**

M.A. రహీమ్ మరియు ముగ్గురు ఇతరులు

**వర్సెస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా ప్రాతినిధ్యం,
హైకోర్టు, హైదరాబాద్.

**ఉదహరించిన పూర్వపు తీర్పు-**

(2014) 3 Supreme Court Cases 485

**రివిజన్ పిటిషనర్ల తరపు న్యాయవాది** : శ్రీ. C. శరణ్ రెడ్డి

**ప్రతివాదుల తరపు న్యాయవాది** : శ్రీ B. సురేశ్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

**ఉమ్మడి ఉత్తర్వు: (గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్ ద్వారా)**

1. క్రిమినల్ రివిజన్ కేసు నెం .1521/2006 నిందితుడు నెం.1 మరియు క్రిమినల్ రివిజన్ కేసు నెం.1530/2006 నిందితుడు నెం.2 నుండి 5 దాఖలు చేశారు.

2. రెండు కేసుల్లోని రివిజన్ పిటిషనర్లు ఒకే కేసులో సంబంధితులైనందున , ఈ ఉమ్మడి ఉత్తర్వు ద్వారా రెండు క్రిమినల్ రివిజన్ కేసులను పరిష్కరించడానికి ఈ కోర్టు మొగ్గు చూపుతుంది.

3. నిందితులు నెం.1, 2, 3 మరియు 5, నిందితుడు నెం.4 కు ఏజెంట్లుగా ఉండి నకిలీ సర్టిఫికెట్లను ప్రజలకు విక్రయించారని వాస్తవ ఫిర్యాదుదారుడు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన PW1 యొక్క కేసు. నిందితులు నెం.4 మరియు 6, ప్రింటర్లు, అద్దకం రంగులు, చిత్రాలు (films) మొదలైన వాటిని ఉపయోగించి నకిలీ సర్టిఫికెట్లను రూపొందించారు. నిందితుడు నెం.7 ఒక కాలిగ్రాఫర్, అతను A1 మరియు A6 ఆదేశాలకు అనుగుణంగా ఖాళీ సర్టిఫికెట్లను నింపుతున్నాడు. దీని ప్రకారం, A1 నుండి A7 వరకు ఒక బృందంగా విద్యాసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ శాఖల నకిలీ సర్టిఫికెట్ల తయారీలో పాల్గొన్నారు.

4. PW1, A1 ను ట్రాప్ చేయడానికి ఒక నకిలీ వ్యక్తిని ఉపయోగించారు. నకిలీ వ్యక్తి–PW3 A1 ను సంప్రదించి D.రాజశేఖర్ మరియు జావిద్ హుస్సేన్ పేరిట రెండు నకిలీ సర్టిఫికెట్లను తయారు చేయమని కోరాడు. దీని ప్రకారం, A1 ఆ సర్టిఫికెట్లను సిద్ధం చేయగా, ఆ సర్టిఫికెట్లను PW3 కి అప్పగించినప్పుడు, A1 ను PW1 పట్టుకున్నారు. అతని వద్ద నుండి Exs.P8 నుండి P10 వరకు గల సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. అతని వాంగ్మూలం మేరకు, A2ను అరెస్టు చేసి, A2 నుండి Exs.P11 నుండి P17 వరకు స్వాధీనం చేసుకున్నారు; A3 నుండి Exs.P18 ని స్వాధీనం చేసుకున్నారు; A4 నుండి Ex.P19 నుండి P31 వరకు మరియు M.Os.1 నుండి 43 వరకు స్వాధీనం చేసుకున్నారు; A5 నుండి Exs.P32 నుంచి 68 వరకు స్వాధీనం చేసుకున్నారు; A6 నుంచి Exs.P69 నుండి P158 వరకు, P162 నుండి 183 వరకు, M.Os.44 నుండి 67 వరకు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ లోని దక్కన్ కాంటినెంటల్ హోటల్ సమీపంలో నిందితుడు నెం.1ను అరెస్టు చేశారు. అతని నేరాంగీకారానికి అనుగుణంగా A2 & A3 లను హైదరాబాద్ లోని కులీ కుతుబ్ షా హోటల్ లో అరెస్టు చేశారు. A4 ను ఫలక్ నుమా ప్రాంతంలో కనుగొన్నారు. A5 ను అతని నివాసంలో అరెస్టు చేశారు. పైన చెప్పినట్లుగా, A1 యొక్క అరెస్టు ఫలితంగా A2 నుండి A6 వరకు పట్టుబడ్డారు, ఇది ప్రతి నిందితుడి నేరాన్ని అంగీకరించడం యొక్క పర్యవసానం.

5. విచారణ న్యాయమూర్తి PWs.1 నుండి 9 వరకు పరీక్షించి, Exs.P1 నుండి P193 వరకు మార్క్ చేశారు. మెటీరియల్ ఆబ్జెక్ట్ లు M.Os.1 నుంచి 68 వరకు మార్క్ చేయబడ్డాయి.

6. నకిలీ సర్టిఫికెట్లు మరియు నకిలీ ముద్రలు కలిగి ఉన్నందున, పిటిషనర్లు/ నిందితులు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 468, 473 మరియు 474 కింద నేరానికి పాల్పడినట్లు విచారణ న్యాయమూర్తి నిర్ధారించారు. ఒక్కో లెక్కన వారికి రెండేళ్ల జైలు శిక్ష విధించబడింది. అప్పీలుపై, సెషన్స్ జడ్జి ట్రయల్ కోర్టు నిర్ధారణలతో ఏకీభవించి, నేరారోపణను ధృవీకరించారు.

7. ప్రాసిక్యూషన్ కేసు పుట్టుకే నమ్మశక్యంగా లేదని రివిజన్ పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. వారి వద్ద దొరికిన అన్ని సర్టిఫికెట్లతో A1 నుండి A6 ను అతను పట్టుకున్నట్లు PW1 పేర్కొన్నారు. నిందితులు తమతో పాటు ఇన్ని సర్టిఫికెట్లు మరియు ముద్రలను పట్టుకుని రోడ్లపై తిరగడం అసాధ్యం. ప్రత్యామ్నాయంగా, న్యాయవాది, **V.K.వర్మ వర్సెస్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ((2014) 3 సుప్రీం కోర్టు కేసులు 485) కేసు**లో గౌరవనీయ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడ్డారు. ఈ తీర్పులో, ఈ వ్యాజ్యం దాదాపు మూడు దశాబ్దాలుగా ఉందని, తదనుగుణంగా, నిందితుడికి ఇప్పటికే అనుభవించిన కాలానికి శిక్ష విధించినట్లు గౌరవనీయ సుప్రీంకోర్టు గుర్తించింది.

8. నిందితులు నకిలీ సర్టిఫికెట్ల తయారీలో పాలుపంచుకున్నారని, కింది రెండు కోర్టులు చట్ట ప్రకారమే దోషులుగా నిర్ధారించాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

9. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 468 ప్రకారం నేరం రుజువవ్వాలంటే, ఒక వ్యక్తి నకిలీ డాక్యుమెంట్ ను మోసం చేయడానికి ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో ఫోర్జరీకి పాల్పడి ఉండాలి. ఫోర్జరీ చేయటం అనేది అవసరం. స్వాధీనం చేసుకున్న సర్టిఫికేట్ లలో నిందితులు నెం.1 నుండి 5 గల వారు ఫోర్జరీ చేశారని ప్రాసిక్యూషన్ చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, A7 సర్టిఫికెట్లపై వ్రాస్తున్న కాలిగ్రాఫర్. అయితే, అప్పీల్ పెండింగ్ లో ఉన్న సమయంలో A6 మరియు A7 మృతి చెందడంతో వారిపై కేసు ఎత్తివేశారు.

10. నిందితుల వద్ద దొరికిన సర్టిఫికెట్లలో ఏదీ నిందితులలో ఎవరైనా నకిలీ (ఫోర్జరీ) చేశారో లేదో తెలుసుకోవడానికి ఏ చేతివ్రాత నిపుణుడికి పంపబడలేదు కాబట్టి, సెక్షన్ 468 ప్రకారం శిక్షను

కొనసాగించలేము. తదనుగుణంగా, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 468 కింద నిందితులను నిర్దోషులుగా ప్రకటించబడ్డారు.

11. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 473 కి సంబంధించినంత వరకు, నకిలీ ముద్ర (సీల్) లేదా ప్లేట్ లేదా ఇతర పరికరాన్ని తయారు చేసే లేదా కలిగి ఉన్న ఏ వ్యక్తి అయినా, సెక్షన్ 473 కింద నేరానికి పాల్పడతాడు. A1 నుండి A3 మరియు A5 ల నుండి నకిలీ ముద్రలు, పరికరాలు దొరకలేదు, కానీ A4 నుంచి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తదనుగుణంగా, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 473 కింద A1 నుండి A3 మరియు A5 లు నేరానికి నిర్దోషులుగా ప్రకటించబడ్డారు.

12. అయితే, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 473 కింద A4 కు వ్యతిరేకంగా శిక్ష కొనసాగుతుంది.

13. నిందితులందరూ నకిలీ సర్టిఫికెట్లు కలిగి ఉన్నారని అంగీకరించారు. కేవలం సర్టిఫికెట్లు కలిగి ఉండటం ద్వారా ఉద్దేశాన్ని అంచనా వేయలేమన్న న్యాయవాది వాదన ఆమోదయోగ్యం కాదు. సర్టిఫికెట్లు ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు, మోసపూరితంగా మరియు నిజాయితీ లేకుండా ఆ సర్టిఫికెట్లను అసలైనవిగా ఉపయోగించాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తుంది. ఇంత పెద్ద సంఖ్యలో సర్టిఫికెట్లు కలిగి ఉండటం వల్ల అలాంటి డాక్యుమెంట్లను మోసపూరిత ప్రయోజనాలకు ఉపయోగించాలనే వారి ఉద్దేశాన్ని కోర్టు నిర్ధారించడానికి సరిపోతుంది.

14. ఈ నిందితుల నుండి రికవరీ చేయబడింది. అయితే, విచారణ సమయంలో, సర్టిఫికెట్లు ఎవరికి విక్రయించబడ్డాయో, అనేక సర్టిఫికెట్లపై పేర్లు ఉన్న వ్యక్తులలో ఒక్క సాక్షిని కూడా విచారించలేదు. సర్టిఫికెట్ల కొనుగోలు కోసం ఈ నిందితులను సంప్రదించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను విచారించడంలో ప్రాసిక్యూషన్ ఎందుకు విఫలమైందనే దానిపై ఎటువంటి కారణాలు ఇవ్వబడలేదు. ఎవరైనా నకిలీ సర్టిఫికెట్లు తీసుకుని నిందితుల సేవలను వినియోగించుకున్నప్పటికీ, తాము తప్పుడు ధ్రువీకరణ పత్రాలను పొందామని పోలీసుల ముందు గానీ, కోర్టు ముందు గానీ చెప్పడానికి సాహసించరని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

15. రికార్డులను బట్టి చూస్తే, దర్యాప్తులో గానీ, విచారణలో గానీ జాప్యానికి నిందితులు దోహదపడలేదు. ఈ నేరం 1998 సంవత్సరానికి చెందినది, దాదాపు 26 సంవత్సరాలు గడిచిపోయాయి. **V.K.వర్మ కేసులో** గౌరవనీయ సుప్రీం కోర్టు పరిశీలనను, న్యాయస్థానాల్లో జాప్యం

జరిగిన వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, జైలు శిక్షను ఇప్పటికే అనుభవించిన కాలానికి తగ్గించడం సముచితమని ఈ కోర్టు భావిస్తుంది. కారణం ఏదైనా న్యాయం జరగడం ఆలస్యం అయింది.

16. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 474 ప్రకారం నిందితులు A1 నుండి A3, A5 ఒక్కొక్కరు రూ.25,000/- చొప్పున జరిమానా చెల్లించాలి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 473 మరియు 474 ప్రకారం ప్రతి నేరానికి నిందితుడు నెం.4, రూ.25,000/- చెల్లించాలి, మొత్తం రూ.50,000/- చెల్లించాలి. ఈ ఉత్తర్వు వెలువడిన తేదీ నుంచి ఒక నెల రోజుల్లోగా జరిమానా చెల్లించని పక్షంలో రివిజన్ పిటిషనర్లు ఆరు నెలల డిఫాల్ట్ శిక్ష (కోర్టు ఆదేశించిన జరిమానాను చెల్లించడంలో విఫలమైన వ్యక్తికి విధించే జైలు శిక్ష) ను అనుభవించాలి.

17. దీని ప్రకారం, రెండు క్రిమినల్ రివిజన్ కేసులు పాక్షికంగా అనుమతించబడ్డాయి.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి ముగించబడ్డాయి.